# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం.4906)

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్ - విజయవాడ

*తేది: 21.12.2018*

సర్కులర్ నెం. 7/2018

డియర్ కామ్రేడ్స్,

### సభ్యులకు, కార్యకర్తలకు, నాయకులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు.

**ది: 03.12.2018 నుండి నిరవధిక సమ్మె నోటీసు - చర్చలు-సమ్మె వాయిదా వేయుటకు దారితీసిన పరిస్థితులు-వివరములు.**

ఆల్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్, న్యూఢిల్లీ ది: 15-11-2018న డాట్ సెక్రటరీ మరియు సి.యం.డి., బి.ఎస్.ఎన్.ఎల్ వారికి **(1) 4 జి స్పెక్ట్రమ్ ఎలాట్ మెంట్ టు బి.ఎస్.ఎన్.ఎల్. (2) బి.ఎస్.ఎన్.ఎల్. చెల్లించే పెన్షన్ కంట్రిబ్యూషన్ విషయంలో ప్రభుత్వరూల్స్ అమలు చేయుట (3) బి.ఎస్.ఎన్.ఎల్. పెన్షనర్స్‌కు పెన్షన్ రివిజన్ (4) రెండోవ పే రివిజన్‌లో వదిలివేయబడిన సమస్యలు పరిష్కరించుట** అనే డిమాండ్స్‌పై దేశవ్యాప్త సమ్మెకు నోటీసు ఇచ్చుట జరిగిన విషయం అందరికి తెలియును. అంతకుముందు దేశవ్యాప్తంగా ది: 14.11.2018న బ్రహ్మాండమైన ర్యాలీలు నిర్వహించి సిజిఎం లకు మెమోరాండమ్స్ సమర్పించినను డాట్ మరియు మంత్రివర్యుల నుండి ఎలాంటి ప్రతి స్పందన రాలేదు. తత్ఫలితముగా ది: 03.12.2018 నుండి దేశవ్యాప్త సమ్మెకు నోటీసు అనివార్యము అయినది. 10 రోజులు గడిచినను ప్రభుత్వం నుండి చర్చలు దిశగా ఎలాంటి చర్యలు తీసుకొనబడలేదు. పరిస్థితులను గమనములోకి తీసుకున్న కేంద్ర నాయకత్వం సిరియస్‌గా దృష్టి సారించి ది: 24.11.2018 నుండి దేశవ్యాప్తముగా అన్ని సర్కిల్స్‌లో మహా సభలు నిర్వహించి సమ్మెకు దారితీసిన పరిస్థితులను సమ్మెయొక్క ఆవశ్యకతను వివరించవలసినదిగా పిలుపునిచ్చుట జరిగినది. అంతియేకాక రాష్ట్ర కేంద్రములలో జరపబడు బహిరంగ సభలకు అన్ని కేంద్ర యూనియన్‌ల నుండి కేంద్ర నాయకులను పంపుట జరిగినది. సమావేశములు ఊహకు అందని విధముగా విజయవంతముగా నిర్వహించుట వలన మరియు ప్రచార మాధ్యములలో విపరీతమైన ప్రచారం జరుగుట వలన బ్రహ్మాండమైన స్పందన వచ్చినది. ఫలితంగా బి.ఎస్.ఎన్.ఎల్.మరియు డాట్ లలో వేడి పుట్టినది. తత్ఫలితముగా ది: 30.11.2018న మరియు ది: 02.12.2018న సి.ఎం.డి. గారితో చర్చలు జరిగినవి. అయినను చర్చలలో పురోగతి అంతగా కనిపించలేదు. మన కేంద్ర నాయకులు సమస్యలు పరిష్కారం కానిదే సమ్మె విరమించడం కుదరదు అని ఖచ్చితంగా తెలియజేయుట జరిగినది. మరల ది : 02.12.2018న (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు డాట్ ఎడిషనల్ సెక్రటరీ మరియు డాట్ సెక్రటరీలతో 4 గం॥ల పాటు సుదీర్ఘ చర్చలు లోతైన అధ్యయనంతో జరిగినవి. ఈ చర్చలలో చాలా ప్రగతి కనిపించినది.

4జి స్పెక్ట్రమ్ కేటాయింపు, పెన్షన్ రివిజన్, బి.ఎస్.ఎన్.ఎల్. వెజ్ రివిజన్‌తో సంబంధం లేకుండా అమలు చేయుట, పెన్షన్ కంట్రిబ్యూషన్ బేసిక్‌పే పై చెల్లించుటకు చర్యలు తీసుకున్నాము అని తెలియజేయగా సమావేశంలోనే ఉన్న సి.ఎం.డి.గారు బి.ఎస్.ఎన్.ఎల్. లో రిక్రూట్ అయిన వారికి పెన్షన్ కంట్రిబ్యూషన్ కింద 7% ఎంప్లాయర్ షేర్‌గా రెండు ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో 3% మరియు 4% గా చెల్లించదెము అని తెలియజేయుట జరిగినది. 3వ వేతన సవరణ గురించి మంత్రిగారితో చర్చించవలసి వున్నది అని తెలియజేయుట జరిగినది. అనంతరము 8 గం॥లకు కేంద్ర నాయకులు తిరిగి వచ్చి ఎన్.ఎఫ్.టి.ఇ. ఆఫీసులో సమావేశమై మంత్రిగారితో డిమాండ్లపై మరల చర్చించి నిర్ణయం తీసుకొనే నిమిత్తం ది: 03.02.2018 నుండి జరగవలసిన సమ్మెను వారం రోజులు వాయిదా వేయడం జరిగినది.

ది: 03.12.2018న గౌ॥ మంత్రిగారితో చర్చలు జరిగినవి. ఈ చర్చలలో డాట్ సెక్రటరీ, ఎడిషనల్ సెక్రటరీ మరియు ఉన్నత అధికారులతో పాటు బి.ఎస్.ఎన్.ఎల్. సి.ఎం.డి. మరియు డైరెక్టర్ (హెచ్.ఆర్.) హాజరైనారు. చర్చలు రెండు గంటలు సహృద్భావ వాతావరణంలో జరిగినవి. మంత్రిగారు మన డిమాండ్స్‌పై చాలా పాజిటివ్ గా స్పందించుట జరిగినది.

......2...,

**వివరములు:- (1) 4 జి స్పెక్ట్రమ్ బి.ఎస్.ఎన్.ఎల్. కు త్వరలో కేటాయించుటకు అన్ని రకములైన చర్యలు తీసుకొనబడును. (2) పెన్షన్ కంట్రిబ్యూషన్ విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయబడును. ఈ దిశగా డాట్ ద్వారా చర్యలు తీసుకొనబడును. (3) పెన్షన్ రివిజన్ బి.ఎస్.ఎన్.ఎల్. పే రివిజన్‌తో సంబంధం లేకుండా చేయబడును. అనగా ఫెన్షన్ రివిజన్ బి.ఎస్.ఎన్.ఎల్. పే రివిజన్ నుండి డీ లింక్ చేయబడును. (4) బి.ఎస్.ఎన్.ఎల్. రిక్రూట్స్‌కు 30% పెన్షనరీ బెనిఫిట్స్ 7% రెండు దఫాలుగా పెంచుటకు బి.ఎస్.ఎన్.ఎల్. సి.ఎం.డి. అంగీకరించారు. స్టాండర్డ్ పే స్కేల్స్‌ను డాట్ ఫేవరబుల్ గా కన్సీడర్ చేయును.**

3వ వేతన సవరణకు సంబంధించిన క్యాబినెట్ నోటును 4 జి స్పెక్ట్రమ్ మరియు పెన్షన్ కంట్రిబ్యూషన్ అయిన తరువాత డాట్ సెక్రటరీ మరియు బి.ఎస్.ఎన్.ఎల్. సి.ఎం.డి. కలిసి సంయుక్తంగా తయారు చేసి క్యాబినెట్‌కు పంపబడును. తదనంతరం మంత్రిగారు క్యాబినెట్ అనుమతి తీసుకొనును. ఎందుకనగా ప్రస్తుతం బి.ఎస్.ఎన్.ఎల్.ఆదాయం 40% తగ్గినది. నెలవారి ఖర్చులకు బి.ఎస్.ఎన్.ఎల్. సమస్యలను ఎదుర్కొనుచున్నది. కరెంటు బిల్లులు ప్రస్తుతం 258 కోట్లు బకాయిలు ఉన్నవి. పే రివిజన్‌కు 4300 కోట్లు అవసరం అగును అని డాట్ రిపోర్టు. ఈ పరిస్థితులలో పే-రివిజన్ పై క్యాబినెట్ నోటు తయారు చేసి పంపించనచో రిజక్ట్ అయ్యే అవకాశములు మెండుగా ఉన్నవి అని మంత్రిగారు తెలియజేయుట జరిగెను. నిర్ణయమును ఎ.యు.ఎ.బి. నాయకులకే వదిలివేయుట జరిగినది. కనుక పై విషయములు అన్నియు గమనములోకి తీసుకొన్న ఎ.యు.ఎ.బి. నాయకులు లోతుగా అన్ని కోణములు నుండి 4 గం॥ల పాటు సుదీర్ఘముగా చర్చించి 3వ వేతన సవరణకు సంబంధించి ఎఫర్టబిలిటి షరతును రిల్యాక్స్ చేయుచూ క్యాబినెట్ నోటు తయారు చేయుటకు డాట్‌కు మరికొంత సమయం ఇవ్వవలయును అని అందరు కలిసి నిర్ణయించుట జరిగినది. అట్లుకాక సమ్మె కొనసాగించి 3 నుండి 4 రోజులు లేక వారం రోజులు సమ్మె జరిగిన తరువాత కూడా మంత్రిగారి వద్ద నుండి ఇదే రకమైన సమాధానము మరియు పరిస్థితులు మన ముందు ఉన్నవి. అంతేకాకుండా మంత్రిగారు ఇచ్చిన హామీలను పర్యవేక్షించుటకు డాట్‌లో ఒక ఇన్‌స్టిట్యూషనల్ మెకానిజం ను ఏర్పాటు చేయుటకు జాయింట్ సెక్రటరీ అధ్యక్షతన ఒక జాయింట్ కమిటీ వేయుటకు మంత్రిగారు ఆదేశాలు ఇచ్చుట జరిగినది. వివిధ మినిస్ట్రీస్‌తో మన డిమాండ్స్‌ను పరిశీలించుటకు డాట్‌లో ఒక జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారిని నియమించుటకు నిర్ణయం చేయబడినది.

పై నిర్ణయములను అనుసరించి 4 జి స్పెక్ట్రమ్ ఎలాట్‌మెంట్‌కు, పెన్షన్ కంట్రిబ్యూషన్‌కు, పెన్షన్ రివిజన్ డీలింక్‌కు ఆర్డర్స్‌కు సంబంధించి డాట్ రికమెండ్ చేసి ఆర్థిక మంత్రిత్వశాఖకు పంపుట జరిగినది.

పై విషయము అన్నియు ఎ.యు.ఎ.బి. నాయకులు ఎప్పటికప్పుడు పరిశీలించుచున్నారు. తిరోగమన పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే సమ్మెలోకి వెళ్ళుటకు మనకు అవకాశం కలదు. కావున సభ్యులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. మన డిమాండ్స్ అన్నియు డాట్‌లో పాజిటివ్‌గా ముందుకు సాగుచున్నవి. కావున ఈ విషయములు అన్నియు అన్ని స్థాయిలలోని నాయకులు ప్రతినిధులు సభ్యులు అందరు గమనించవలసినదిగా కోరుచున్నాను.ఎ.యు.ఎ.బి, న్యూఢిల్లీ పిలుపును అనుసరించి ది: 26.12.2018 నుండి 29.12.2018 వరకు జిల్లా మరియు బ్రాంచీలలో సమావేశములు ఏర్పాటు చేసి పై విషయములు సభ్యులకు వివరించవలసినదిగా కోరుచున్నాను.

ధన్యవాదములతో.....

ఇట్లు,
భవదీయుడు,

**(సి.హెచ్. చంద్రశేఖరరావు),**
**సర్కిల్ కార్యదర్శి.**